సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేదీ: 30/06/2021

**మరాఠా సహకారి బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర –
బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949,
సెక్షన్ 35 A (సెక్షన్ 56 తో కలిపి) క్రింద నిర్దేశాలు - గడువు పొడిగింపు**

ఆగస్ట్ 31, 2016 తేదీ జారీచేసిన DCBS.CO.BSD-I/D-4/12.22.141/2016-17 ఆదేశాలద్వారా, **మరాఠా సహకారి బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర**, ఆగస్ట్ 31, 2016 పని ముగింపు వేళల నుండి, నిర్దేశాల పరిధిలోకి తేబడినది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి అదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, చివరిసారి జులై 31, 2020 వరకు పొడిగించబడింది.

2. రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949, సబ్-సెక్షన్ (1), సెక్షన్ 35 A (సెక్షన్ 56తో సహా), ద్వారా తమకు దఖలు పరచబడ్డ అధికారాలు వినియోగించి, పైన పేర్కొన్న నిర్దేశాలు, సెప్టెంబర్ 30,2021 వరకు, సమీక్షకులోబడి, అమలులో కొనసాగుతాయని, జూన్ 29, 2021 తేదీన జారీచేయబడిన DOR/MON/D-21/12.22.140/2021-22 ద్వారా అదేశించడం జరిగిందని, ప్రజలకు తెలియపరుస్తున్నాము.

3. పైన తెలిపిన నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పూ లేదు. కాలపరిమితి పెంచుతూ, జూన్ 29, 2021 తేదీన జారీచేసిన ఆదేశాల ప్రతి, **మరాఠా సహకారి బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర** ఆవరణలో, ప్రజల సమాచారార్థం, ప్రదర్శించబడినది.

4. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక పరిస్థితిగురించి రిజర్వ్ బ్యాంకు తృప్తిచెందినట్లు, ఏమాత్రమూ భావించరాదు.

(యోగేశ్ దయాల్)
చీఫ్ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన**: 2021-2022/460